# కరగిపోయిన కల

ఆదివారం............

ఆ రోజు శలవు కాబట్టి యింటి వద్ద తీరికగా నవల తిరగవేస్తూ కూర్చున్నాను. ఆ వేళ కొంచెం బద్ధకంగా వుంది. ఎక్కడకైనా వెళదామంటే వీలుకాలేదు. వారం రోజులూ ఆఫీసు తెగచాకిరీ చేసిన ఈ శరీరానికి ఆదివారం వచ్చేసరికి ఎంతో హాయి అనిపిస్తుంది. ఆ రోజుకు మార్కెటుకు వెళ్ళి సరుకులు తెచ్చుకోవడం తప్ప ఏ ఇతర బాదర బందీ వుండదు.

మధ్యాహ్నం...ఎండ తీక్ష్ణంగా వుంది. పదకొండు గంటలకే భోజనం ముగించి, వసారాలో గాలి వీస్తుంటే కుర్చీ వాల్చుకుని కూర్చున్నాను. యింటి ముందర వున్న కానుగ చెట్టు గలగల శిల్పం చల్లని గాలి విసురుతోంది. ఆ గాలి శరీరానికి తగిలి ఎంతో హాయనిపించింది. మగతీగా కన్నులు మూసాను. చల్లని గాలి శరీరానికి మత్తెక్కిస్తోంది. ఏవేవో తెలియని ఆలోచనలు మనసులో మెదులుతున్నాయి... ఆ మత్తు గాలి మనసుకు తాకి, ఏవో ప్రేమ గీతాలు మనసులో పరిచి, ఉద్భవిస్తోన్నాయి. ఆ వూహాల మధ్య టైపిస్టు సుశీల చిరునవ్వు ముఖం లీలగా కనిపిస్తోంది. ఆ ఛాయారూపాన్ని చూడగానే తన మనసు పరిసరాలను మరచి ఊహాలోకంలో తేలిపోయింది. తన మనసు ఆమె అందం చుట్టూ పరిభ్రమిస్తోంది. పగటి పూట కల కంటోంది. ఆమెను గురించిన ఆలోచనలు నుండి సుందర స్వప్నాలు పుట్టుకొస్తున్నాయి...

ఆ స్వప్న దేవత టైపిస్టు సుశీల......

అందమైన నగుమోముతో ఎప్పుడూ చిరునవ్వు చిలికేస్తూ ఆఫీసులో తన పని తాను తలొంచుకుని, చేసుకుపోయేది. ఒకరు తుమ్మినా వేరొకరు వెకిలినవ్వులు నవ్వినా అంతగా



కురుగా ఫిలింస్ వారి 'జీవిత బంధం'లో రాజనాల, కృష్ణకుమారి.

పట్టించుకోకుండా, ఆఫీసు పని అయిపోగానే నిశ్శబ్ధంగా యింటికి వెళిపోయేది...

ఆమె హేడ్‌గుమాస్తా గారి పర్సనల్ అని ఎందుకన్నానంటే, ఆఫీసు మొత్తంమీద భూత అద్దం పెట్టి గాలించినా, మొత్తం స్టాపు మీద భూత అద్దం పెట్టి గాలించినా, మొత్తం స్టాపుమీద ఆడ వుద్యోగి అంట్లూ యింత వరకూ, ఎవరూ రాలేదు. రావడానికి కూడ ధైర్యం లేదనవచ్చు. కారణం హీరోలు ఎక్కువగా వుండుట వలన సుశీల పెద్దాఫీసరు నాకు రికమెండు చేసిన కాండిడేటు కాబట్టి ఆఫీసు లోనే ప్రత్యేకంగా ఆమెకో సీటు కేటాయించారు కాదు కూడదని అంటే పెద్దాఫీసరువారి రికమెండు కాబట్టి, ఆయన క్రింద వున్న గుమాస్తా వుద్యోగానికి గంగా ప్రవాహం కాస్తా ఒదులుకోవలసిందే...

సుశీల క్రొత్తగా ఆఫీసులో అడుగు పెట్టిన రోజున, ఆ ఆఫీసు గుమస్తాలందరూ, ఏదో వింత జంతువును చూసినట్లు చూసి, అమాంతంగా మూర్ఛపోయారు కొందరు యువ గుమాస్తాలు... కారణం ఆమెది చాలా ఆకర్షింపబడగల అందం కావడమే!...ఆమె రోజూ ఉదయం ఠంన్‌గా పదికొట్టే సరికల్లా ఆఫీసులో హాజరయేది. ఎప్పుడూ ఆఫీసుకు ఆలస్యంగా వచ్చే యితర గుమాస్తాలు, ఆమె ఆఫీసులో చేరిన దగ్గర నుండి, తొమ్మిది గంటలకల్లా ఆఫీసులో వుండాలని తమ 'అతి'ని ప్రదర్శించి ఆఫీసులో ఆమె చేత సెభాష్ అనిపించుకోని, ఆమె ప్రేమను చూరగొనాలని, యువ బ్రహ్మచారి గుమాస్తాలు తలంచి, ఒంటికి పట్టిన బద్ధకాన్ని ఒదిలించుకుని, కొంచెం ముందుగానే ఆఫీసుకు హాజరయేవారు...

రచన:

శ్రీ సి. హెచ్. సోమలింగం.

ఈవార్త హేడ్‌గుమస్తాగారికి కొంచెం ఆశ్చర్యాన్ని కలుగజేసింది. విని 'ఆహా' అని వూరుకున్నాడు. కానీ, అతను మాత్రం ఆఫీసు



లలితా శివజ్యోతివారి 'రహస్యం'లో ఒక దృశ్యం.

పని వున్నప్పుడు తప్ప, తదితర సమయాల్లో ఆమెను పలుకరించేవాడు కాదు...

దానికి కారణం లేకపోలేదు. ఆయనగారి భార్యకు కోపం, అసూయ ఎక్కువ. ప్రతీని అనుమానించే రకం. దానికి ఓ ఉదాహరణ వుంది. ఓ రోజున హేడ్ గుమస్తా, ఆయన మణి కలసి, సాయంత్రం 'భార్యా భర్త' సినిమా చూడ్డానికి వెళుతున్నారు. అదే తోవలో అకస్మాత్తుగా, ఒక న్యూమోడల్ బ్యూటీ ఎదురయింది. ఆ యువతి అందం ఆ గుమస్తాగారిని ఆహ్వానించింది. ఆతను ఆమె వైపు తదేకంగా చూస్తూ నడుస్తూండడము ఆ భార్యామణి కంటబడింది. కోపంతో అతని చెయ్యి పుచ్చుకుని, బరబరా సినిమా హాలు వైపు లాక్కుపోయింది. ఆ భార్యామణి...

సినిమా అయిపోగానే ఆ భార్యామణి, ఆయనగారిని యింటికి వెళ్ళగానే రక్కి, కొట్టి, ఏడ్చి, నూతిలో పడి చస్తా నన్నంతపని చెయ్యడంతో, ఆయన గుండెలు గుభిల్లుమని ఇంకెపుడూ అటువంటి పని చెయ్యనని ఒట్టుపెట్టుకున్నాడు. పాపం! హెడ్ గుమస్తా గున్నారావు. అప్పటి నుండి భార్యకు ఎన్నో విధంగా తెలుస్తుందనే భయంతో ఏ యువతి వైపూ పరకాయించి చూడ్డం మానుకున్నాడు...

అందులకే ఆఫీసు పని వేళలో తప్ప, మిగిలిన టైములో సుశీల వైపు చూడడు...ఈ సంవత్సరంలోనూ, సుశీల ప్రేమను చూరగొన్న పరమ కిరాతకుడు స్టెనోగ్రాఫరు చినప్పారావు. అతను కూడ అదే ఆఫీసులో స్టెనోగ్రాఫరు కావడం వలననే ఈ అనుకోని ప్రమాదం సంభవించింది...దాంతో, బ్రహ్మచారి ముఠాకి ఒళ్ళు మండి, కళ్ళు పచ్చబడ్డాయి... అందరూ, చినప్పారావుమీద గుర్రుగుర్రుమని వెలుగ్గొడ్డులా అరచి, అపహాస్యం చేసారు. తమలో ఎవర్నీ, ఆఖరుకి ఒక్క బ్రహ్మచారి వెధవనీ ప్రేమించలేదనీ, ఆఖరుకి బిక్క వాలుచూపు అయినా చూడలేదని, కోపాన్నంతా, ఒక్కసారిగా, అతనిమీద వెళ్ళపోసాగారు...

ఆ ధాటీకి తట్టుకోలేక గజగజలాడి పోయి కుంచెడు చెమట కార్చుకున్నాడు చినప్పారావు. దాంతో ఇక ఆఫీసులో వుండలేక, పని చెయ్యలేక, ఆ ఇద్దరూ కూడ బలుక్కుని, ఆఫీసరుకో రాజీనామా పారెసి చిలకల్లా చక్కా ఎగిరిపోయారు శుశీ అప్పారావులు...

చిలకలు ఎగిరిపోవడంతో, రాజుకున్న నిప్పు చల్లారిపోయింది. బ్రహ్మచారులంతా సమావేశమయి, పాపం! ఇన్నాళ్లూ ఆమెను ప్రేమించినందుకు ఒక్కొక్కరూ, సానుభూతిగా ఆవురుమని అరచి వూరుకున్నారు...

ఒకరోజున అకస్మాత్తుగా టౌనులో కనిపించాడు చినప్పారావు. ఎంతో మర్యాదగా పలకరించి యింటికి తీసుకువెళ్ళాడు...ఎంతో అభిమానంగా మాట్లాడింది సుశీల...మాటల సందర్భంలో చెప్పాడు సుశీలా-తనూ, రిజిష్టరీ మేరెజ్ చేసుకున్నామని...!

లోకుల దృష్టిలో చెడ్డగా చూడబడకుండా మంచి పని చేశావు సుశీలా!...అన్నాను.

ఎవరో వెన్నుమీద చరిచినట్లయింది... కల చెదిరి పోయింది. నిద్రాభంగమయింది. కళ్ళు తెరచి చూసాను. ఎదురుగా భార్యామణి కాఫీగ్లాసుతో నవ్వుతోంది...

ఎవరండి సుశీల!...అంది నవ్వుతూ...

హేడ్ గుమస్తా భార్య నా మనసులో తళుక్కుమంది. ఎంతో భేదం వుంది ఆమెకూ— ఈమెకూ అనిపించింది తేలికగా వూపిరి పీల్చుకొని నవ్వేసాను...ఏదో పగటికల అన్నాను కాని బద్ధకంగా చేతులు వెనక్కి విరుస్తూ.